క్లుప్తంగా

అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలు

ఒంగోలు అర్బన్: ఈవీఎంఎల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తయిన నేపథ్యంలో ఆదివారం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలను తరలించారు. స్థానిక మామిడిపాలెం గోడౌన్ వద్ద ఈవీఎంల తరలింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ పర్యవేక్షించారు. కలెక్టర్ స్వయంగా కొన్ని ఈవీఎంలను స్కాన్ చేసి వివరాలను సర్వర్‌లో నమోదు చేశారు. పటిష్ట పోలీసు భద్రత నడుమ ఈవీఎంలను తరలించారు. శనివారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంలు పంపిన సంగతి తెలిసిందే. కలెక్టర్ వెంట డీఆర్‌ఓ శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు రసూల్, సత్యం, కాలేషాబేగ్ తదితరులు ఉన్నారు.

కందులూరులో అక్రమ మద్యం పట్టివేత

ఒంగోలు టౌన్: అక్రమంగా దాచి ఉంచిన మద్యం సీసాలను సెబ్ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. టంగుటూరు మండలంలోని కందులూరు గ్రామంలో సెబ్ అధికారులు ఆదివారం పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామంలోని రోడ్డు పక్కన కట్టెల అడితి వద్ద అనుమానాస్పదంగా శ్రీరాం శ్రీను అనే వ్యక్తి కనిపించాడు. అతడిని తనిఖీ చేయగా ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ బ్రాండు 100 బాటిళ్లు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకుని విచారించగా, కందులూరు మద్యం దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న మాదాల చైతన్య బాటిల్ ఎంఆర్‌పీ ధరపై రూ.10 ఎక్కువ తీసుకుని తనకు విక్రయించినట్లు వెల్లడించారు. నిందితుడి సమాచారం మేరకు జీఆర్వో 08288 వద్దకు వెళ్లి విచారించి చైతన్యను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ఒంగోలు సెబ్ సీఐ జి.సూర్యనారాయణ, ఎస్.గీత, జేడీ టీం హెచ్‌సీ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

300 మందికిపైగా వైద్య సేవలు

ఒంగోలు రూరల్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా కరవది అంబేడ్కర్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ప్రాంగణంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికిపైగా వైద్యసేవలు అందించారు. కరవది గ్రామ సర్పంచ్ డి.కోటేశ్వరరావ, మాజీ వైస్ ఎంపీపీ అంచిపోగు రమేష్‌బాబు, మాజీ ఎంపీటీసీ కైలా శ్రీనివాసరావు, రిటైర్డ్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు దార్ల బాబూరావు, పాలపర్తి రమేష్‌బాబు, ఎ.రాంబాబు, కె.రాంబాబు, కె.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

బడుగుల ఆశాజ్యోతి.. అంబేడ్కర్

- మంత్రి మేరుగు నాగార్జున



ఒంగోలు హెచ్‌సీఎం కాలేజీ ఎదురుగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, నాయకులు



మద్దిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు



సంతనూతలపాడులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



ఒంగోలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ సుమిత్ సునీల్

సంతనూతలపాడు (చీమకుర్తి): భారత రాజ్యాంగ రూపశిల్పి.. దళిత, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున కొనియాడారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం సంతనూతలపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాలోని హరిజనవాడలో గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి మేరుగు నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. సమాజంలో నిరుపేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ పనిచేశారన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేకులు కట్ చేసి చిన్నపిల్లలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఎంపీపీ బి.విజయ, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాగమ్మ, తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామంలోని హరిజనవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ బుడంగుంట విజయ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, పసుమర్తి ఇస్రాయిల్, సిద్ధారపు కోటయ్య, పాలపర్తి నాగార్జున, బుడంగుట్ల ప్రేమ్‌కుమార్, వంకాయలపాటి రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఒంగోలు 42వ డివిజన్‌లో...

సంతనూతలపాడు నియోజకవర్గంలోని ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో గల 42వ డివిజన్లో అంబేడ్కర్ జయంతి వేడుకలకు మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. జయహో అంబేడ్కర్ చలనచిత్రాన్ని ప్రదర్శించారు. నూతనంగా ఆవిష్కరించిన అంబేడ్కర్ భవనాన్ని సందర్శించి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, కన్వీనర్ కత్తినేని శ్రీనివాసరెడ్డి, 40వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో...

మద్దిపాడు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం ఉదయం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. విజయవాడలో అత్యంత ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడంలో తాను ముఖ్య పాత్ర పోషించడం సంతోషంగా ఉందన్నారు. మరోసారి ప్రజలంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని, జగన్‌ను సీఎం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబును ఏ–1గా చేర్చాలి...

మద్దిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మంత్రి మేరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్‌పై రాయిదాడి సంఘటనపై కేసు నమోదు చేసి చంద్రబాబును ఏ–1గా చేర్చాలన్నారు. క్యాట్‌బాల్‌తో రాయి వేసి చంపాలని చూశారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు ఇలాంటి పనులు చేయిస్తున్నాడని మంత్రి ధ్వజమెత్తారు. గతంలో పలుమార్లు జగన్‌మోహన్‌రెడ్డిని రాళ్లతో కొట్టి చంపేయాలని చంద్రబాబు చేసిన ప్రసంగాలే అందుకు నిదర్శనమని అన్నారు. హత్యా రాజకీయాలు చేయడం చంద్రబాబు నైజమని అన్నారు. ఇలాంటి వ్యవహారాలు ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్లపాతల రవి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, లక్ష్మీనారాయణ, తేళ్ల పుల్లారావు, పల్లపాటి అన్వేష్, పిట్టల ఆంజనేయులు, వెంకటాద్రి, మేకల కృష్ణారెడ్డి, సంజీవరావు, సింగయ్య, హరిబాబు మస్తానమ్మ, అంబేడ్కర్ యూత్ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి దాయకం : మంత్రి మేరుగు

చీమకుర్తి: అంబేడ్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఆదివారం చీమకుర్తిలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహంతో పాటు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎస్.మాణిక్యం, వైస్ ఎంపీపీ జ్యేష్ఠ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు దుడ్డు వెంకట్రావు, ఉద్యోగ సంఘాలు, ఎంఈఎఫ్ సంఘాలు, బీసీ ప్రజాసంఘాలకు చెందిన దాసరి హనుమంతురావు, బొంతా ఏసుదాస్, జే యాకోబు, పాటిబండ్ల జక్రయ్య, పేరం శ్రీనివాసరావు, బత్తుల మల్లికార్జున, కొత్రపు రాఘవరావు పాల్గొని చీమకుర్తిలో నివాళులర్పించారు.

చదలవాడలో అంబేడ్కర్‌కు నివాళులర్పించిన మంత్రి మేరుగు...

నాగులుప్పలపాడు: మండలంలోని చదలవాడ గ్రామంలో మంత్రి మేరుగు నాగార్జున అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉప్పుగుండూరు గ్రామంలో సర్పంచ్ దేవరకొండ జయమ్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, నాయకులతో కలిసి అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉప్పుగుండూరులో అంబేడ్కర్ యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. చదలవాడ, నిడమానూరుతో పాటు మండల వ్యాప్తంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

సమానత్వం కోసం పాటుపడిన అంబేడ్కర్ : ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలు టౌన్: కులమతాలకతీతంగా దేశంలోని అన్నివర్గాల ప్రజల మధ్య సమానత్వాన్ని సాధించేందుకు బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవితాంతం పాటుపడ్డారని ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్పీ నివాళులర్పించి మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైం) శ్రీధర్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, డీసీఆర్బీ సీఐ భీమానాయక్, ఆర్ఐ సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సమాజసేవ చేయాలి...

ఒంగోలు జీజీహెచ్ ప్రాంగణంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరుమలరావు, డాక్టర్ రిచర్డ్స్, వైద్యకళాశాల అంబేడ్కర్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎల్బీజీ భవనంలో...

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం నేతృత్వంలో ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, పమిడి వెంకటరావు, జయప్రకాశ్, సీహెచ్ వినోద్, కేఎఫ్ బాబు, తిరుపతిరావు, కంకణాల రమాదేవి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ ఆధ్వర్యంలో భీమవరపు సుబ్బారావు, ఎం.జార్జి తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో...

ఒంగోలు సెంట్రల్: యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలోఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పి.చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ నాగభూషణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏబీడీసీ జాతీయ ఉపాధ్యక్షుడు రాజేష్ ఖన్నా, అనిల్, రత్నం, సీబీ రావు పాల్గొన్నారు. అనంతరం హోప్ అంధుల పాఠశాలలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. రీజినల్ కార్యదర్శి భాస్కరరావు, రాష్ట్ర నాయకులు జె.శ్రీకాంత్, కిషోర్, ఏఎల్ఓ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. గిరిజన నాయకులు, గిరిజనుల ఆధ్వర్యంలోనూ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రమావత్‌సైదా నాయక్, పాత్రావత్ రామునాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎంజేఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంఘ సెక్రటరీ అమ్మయ్య, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు బాలకోటయ్య, జాయింట్ సెక్రటరీ రాఘవులు, ఈసీ మెంబర్ జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సేవా స్తంభ్ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు పి.మధుసూదనరావు, జనరల్ సెక్రటరీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరైన పీ దళిత్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు విజేంద్ర, వైస్ ప్రెసిడెంట్ డి.చిరంజీవి పాల్గొని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. వికాస్ కోచింగ్ సెంటర్ వద్ద అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించగా, జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీ పీటీ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్‌వలి, వికాస్ కోచింగ్ సెంటర్ మోహనరావు, వీరయ్య పాల్గొని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. 150 మంది పేద విద్యార్థులకు డీఈఓ చేతుల మీదుగా ఉచితంగా ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సంస్థ డైరెక్టర్ కె.శ్యాంసునీల్, పీఓ ఎం.హరిక్రిష్ణరాజు, ఎల్‌డీసీఎస్ దుర్గా ప్రసాద్, పర్యవేక్షకులు నాగమల్లేశ్వరి పాల్గొన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఉప కులపతి ఎం.అంజిరెడ్డి, ప్రొఫెసర్ రాజమోహన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నిర్మలామణి, ఏకేయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కేవీఎన్ రాజు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి.సోమశేఖర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్షప్రీతమ్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో...

కొత్తపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కొత్తపట్నం హరిజనవాడలోని అంబేడ్కర్ విగ్రహానికి, పాదర్తి, బీరంగుంట, అల్లూరు బస్టాండ్ సెంటర్, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, మడనూరు ఎస్సీ కాలనీ, సంకువారిగుంట పాత, కొత్తకాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నంది అవార్డు గ్రహీత పిన్ని వెంకటేశ్వర్లు, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు జీజీహెచ్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైద్యసిబ్బంది



ఒంగోలు ఎల్బీజీ భవనంలో అంబేడ్కర్ జయంతి



మంచి పుస్తకం వద్ద అంబేడ్కర్ జయంతి నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు



జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో...

అభివృద్ధిని గుర్తించండి.. ఫ్యాన్‌కు ఓటేయండి



ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి



సిద్ధం ఫొటోలతో ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

- బాలినేని శచీదేవి, శ్రీకావ్య

ఒంగోలు: గత ఐదేళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తించి ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి, కోడలు శ్రీకావ్య పిలుపునిచ్చారు. మహిళలతో మమేకం-స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒంగోలు 37వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందాయా..లేదా..? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడాపై ప్రశ్నలు వేసిన శచీదేవి.. మహిళల నుంచి సమాధానాలు రాబట్టారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు శ్రీకావ్య బాలినేని ముఖచిత్రంతో రూపొందించిన సిద్ధం ఫొటోలు, ఫ్యాన్ గుర్తును ప్రతిబింబింపజేసే వస్తువులతో ప్రచారం నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఒక పెద్దాయన మాట్లాడుతూ ఫ్యాన్ లేకపోతే ఒక్క గంట కూడా ఉండలేని పరిస్థితి ఉందంటూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ రావాల్సిన అవశ్యకతను ఉద్దేశించి ఉన్నారు. అటువంటి ఫ్యాన్ గుర్తును ఎలా మర్చిపోతామంటూ చమత్కరించారు. అంతేగాకుండా జగన్‌బాబుకు ఎలా ఉందమ్మా అంటూ కొందరు ఆందోళనగా అడిగారు. అదృష్టం కొద్దీ చిన్న దెబ్బతో సరిపోయిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీకావ్య తెలిపారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ రాగానే 37వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు గునుపూడి వెంకారెడ్డి, ఇన్‌చార్జి తిరుపతిరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాధవి తదితరులు పాల్గొన్నారు.



నాంచారెడ్డిపాలెంలో వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు

- మంత్రి మేరుగు నాగార్జున

సంతనూతలపాడు (చీమకుర్తి): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే ప్రస్తుత సంక్షేమ పథకాలన్నీ యథావిధిగా అమలవుతాయని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని ఒంగోలు కార్పొరేషన్ పేర్నమిట్ట 40వ డివిజన్లో గల కల్వరికాలనీ, నాంచారెడ్డిపాలెం, 42వ డివిజన్ కామేపల్లివారిపాలెంలో ఆదివారం సాయంత్రం మేరుగు నాగార్జున గడప గడపకు మన నాగార్జున అన్న పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. అందరం కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందుకోసం సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ కత్తినేని శ్రీనివాసరెడ్డి, 40వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, 42వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, నూకతోటి ఈశ్వరరావు, సర్పంచ్ జాగర్లమూడి గౌతమి, వైఎస్సార్ సీపీ నాయకులు కొనతం వెంకారెడ్డి (శివమణి), భోగిరెడ్డి వెంకటేశ్వర్లు, ఆదిరెడ్డి రవికుమార్, పిడుగు జాలిరెడ్డి, పిడుగు బ్రహ్మానందరెడ్డి, చిట్టెంరెడ్డి వెంకటస్వామి, చిలంకూర్ శేషరెడ్డి, పిడుగు సుభాష్, చిట్టెంరెడ్డి రవికుమార్, వాడిశం లక్ష్మీనారాయణ, జాగర్లమూడి ఆంజనేయులు, కామని శ్రీనివాసరావు, బొంత శ్రీనివాసరావు, బొంత చిట్టిబాబు, పాముల వెంకటేశ్వర్లు, సన్నమూరి సాయి, మల్లవరపు కొండలు, రాచర్ల శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనకు షాక్



టీడీపీ, జనసేన నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- ఒంగోలు 3వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీలో చేరిన 50 కుటుంబాలు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు టౌన్: నగరంలోని 3వ డివిజన్‌లో టీడీపీ, జనసేన కూటమికి భారీ షాక్ తగిలింది. గత 20 ఏళ్లుగా టీడీపీలో క్రియాశీలంగా పనిచేసిన కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఆదివారం వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పిన ప్రణీత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఒంగోలు గడ్డ, బాలినేని అడ్డా, జై జగన్, జైజై వాసన్న అనే నినాదాలు మిన్నంటాయి. తొలుత ప్రణీత్‌రెడ్డి ప్రసంగిస్తూ సీఎం వైఎస్ జగన్‌ను మహిళలు తమ సొంత బిడ్డలా చూసుకుంటున్నారని చెప్పారు. జగనన్నకు గాయమైతే ఎంతో బాధపడుతున్నారన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, నిరుపేదలు, సామాన్యుల సంతోషమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు మనందరికీ ఆయన రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మమ్మల్ని గెలిపించండి, మీకు అండగా ఉంటామని ప్రణీత్‌రెడ్డి హామీ ఇచ్చారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో షేక్ సుభాని, జనసేన నుంచి నగర కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ గండు ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ జాఫర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, షాజహాన్, సుల్తాన్, అమర్, విజయ్, రమిజా, లక్ష్మి, బాలమ్మ, కోటయ్య, హబీబ్, సుభాని, శ్రీకాంత్ రెడ్డి, భుజంగరావు, జిలాని, సలామ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కుటుంబంతోనే నూర్‌బాషాలకు ఆత్మగౌరవం


- ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు రాజకీయ స్థానమూ కల్పించారు
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నేడు మేమంతా
- నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్



రాష్ట్ర అధ్యక్షుడు రసూల్‌ను సత్కరిస్తున్న జిల్లా, రాష్ట్ర నాయకులు

ఒంగోలు: నూర్‌బాషాల ఆత్మగౌరవాన్ని పెంపొందించింది వైఎస్సార్ కుటుంబమే అని నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ.రసూల్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలహీనవర్గాలు ఎదగాలన్నా, ఆర్థిక చేయూత అవసరం అన్నారు. మరో వైపు రాజకీయ ప్రాతినిధ్యం అనేది దాదాపు కలగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థికంగా బలహీనంగా ఉండే నూర్‌బాషాలకు సైతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ సామాజికంగా రాణించేందుకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూతనిచ్చిన కుటుంబం వైఎస్సార్ కుటుంబమే అన్నారు. వైఎస్సార్ ముస్లింలకు నాడు 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవుల కేటాయింపులోను నూర్‌బాషాలకు ప్రత్యేక స్థానం కల్పించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞత చెప్పుకోవాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి.మస్తానమ్మ మాట్లాడుతూ జీవో నెంబర్ 20 జారీచేసి అవమానకరంగా పిలవడాన్ని నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు తమ ఆత్మగౌరవాన్ని పెంపొందించాయన్నారు. మక్కా వెళ్లేందుకు గన్నవరంలోనే పాయింట్ ఏర్పాటు చేయించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌ది అన్నారు. అంతే కాకుండా దీనికి రూ.14 కోట్లు భారం పడుతున్నా ప్రభుత్వం ద్వారా మొత్తాన్ని భరించి ముస్లిం కుటుంబాల పట్ల ప్రేమను కనబరిచారన్నారు. ముస్లింలకు ప్రస్తుతం చంద్రబాబు కూటమి కేవలం మూడు సీట్లు కేటాయిస్తే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఏడు సీట్లు కేటాయించారని, అంతే కాకుండా ఏలూరు మేయర్, గుత్తి, వినుకొండ మున్సిపల్ చైర్మన్లు, చంద్రగిరి మార్కెట్ యార్డు చైర్మన్ వంటి అనేక పదవులు కేటాయించారన్నారు. మరో రాష్ట్ర నాయకుడు నాగూర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో పేదలకు పాతిక వేల ఇళ్లపట్టాలు అందించారని, అందులో ముస్లింలు కూడా దాదాపు 3 వేల మందికిపైగా లబ్ధిపొందారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గొడుగు మస్తాన్, నాగూర్ నాగయ్య, ఆర్.షరీఫ్, శ్రీనుబాషా , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై దాడిని ఖండించిన గిరిజన ఐక్యవేదిక



ఒంగోలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బహుజన గిరిజన ఐక్యవేదిక నాయకులు



ఉప్పుగుండూరులో నిరసన తెలుపుతున్న నాయకులు



ఈదుమూడిలో నిరసన తెలియజేస్తున్న కార్యకర్తలు

ఒంగోలు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో గుర్తు తెలియని దుండగులు రాయితో దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు తెలిపారు. కొప్పోలు రోడ్డులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాలనీలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన ముళ్లపొదలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడని, ఆయన స్ఫూర్తితో రాజకీయాలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రిపై దాడి బాధ కలిగించిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్కే వలి, జగన్నాథం, బుజ్జి, కోటి, వరలక్ష్మి, వాణి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై దాడి హేయం...

నాగులుప్పలపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ గూండాల దాడి అత్యంత హేయకరమని వైఎస్సార్ సీపీ ఉప్పుగుండూరు గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు అన్నారు. దాడికి నిరసనగా ఆదివారం ఉప్పుగుండూరు, ఈదుమూడి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, మున్నంగి వెంకట్రావు, పెంట్యాల శ్రీను, యాదాల నాగరాజు, కందుల డానియేలు, కొలకలూరి విజయ్‌కుమార్, మోహనరావు, అక్కి సాంబయ్య, కావూరి జయకుమార్, కొమ్మూరి హైమారావు, అత్తంటి మోహనరావు తదితరులు ఉన్నారు.